# దివ్యవనాలు - విశిష్టత

37వ భాగం

జె. వేణిమాధవి
నేచురలిస్ట్
www.vedicvanas.com



(గత సంచిక తరువాయి)

## సరస్వతీ వనం



### శ్రీ సరస్వతీ ద్వాదశ నామ స్తోత్రం

సరస్వతీ త్వియం దృష్ట్వా వీణా పుస్తకధారిణీ।
హంసవాహ సమాయుక్తా విద్యా దానకరీ మమ॥ 1
ప్రథమం భారతీనామా ద్వితీయం చ సరస్వతీ।
తృతీయం శారదాదేవీ చతుర్థం హంసవాహనా॥ 2
పంచమం జగతీఖ్యాతం షష్ఠం వాగీశ్వరీ తథా।
కౌమారీ సప్తమం ప్రోక్త మష్టమం బ్రహ్మచారిణీ॥ 3
నవమం బుద్ధిధాత్రీ చ దశమం వరదాయనీ।
ఏకాదశం క్షుద్రఘంటా ద్వాదశం భువనేశ్వరీ॥ 4
బ్రాహ్మీ ద్వాదశ నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః।
సర్వసిద్ధికరీ తస్యప్రసన్నా పరమేశ్వరీ।
సా మే వసతు జిహ్వాగ్రే బ్రహ్మరూపా సరస్వతీ॥ 5

### 3. పచ్చ గన్నేరు పువ్వులు





సంస్కృత నామాలు : కరవీర, అశ్వనాశక, దివ్యపుష్ప గౌరీపుష్ప, సిద్ధపుష్ప మొదలగునవి

శాస్త్రీయనామం : Thevetia nerrifolia

ప్రాంతీయ నామం : పచ్చగన్నేరు

ఆంగ్ల నామాలు : Yellow Oleander, Be-Still tree Lucky Nut.

### ఔషధ గుణాలు

* పచ్చగన్నేరులోని అన్ని భాగాలూ అనేక ఔషధ గుణాలు కలిగి వున్నాయి.
* దీని గింజలు (గన్నేరు పప్పు) అత్యంత విషపూరితమైనవి.
* పచ్చగన్నేరు చెట్టుని కేవలం మన దేశంలోనే కాకుండా శ్రీలంక, ఆఫ్రికా, థాయిలాండ్ మొదలైన దేశాల్లో కూడా పలురకాలుగా వినియోగిస్తుంటారు.
* దీని విషపూరిత గుణం, వ్యాధికారక క్రిములను, రోగాలను సమర్థవంతంగా నిర్మూలించగలుగుతుంది.
* దీని ఆకులు, బెరడుతో వచ్చే కషాయం దీర్ఘకాలపు మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.
* ఆకులు, బెరడుని నానబెట్టిన నీటిని ఋతుక్రమం రాని పక్షంలో ఆ లోపాన్ని సరిచేయటానికి కొన్ని ప్రాంతాలవారు వాడతారు.
* ఈ చెట్టునుంచి వచ్చే ద్రవాలు, పాలను పుండ్లు, మొండి చర్మవ్యాధుల నివారణకు వాడతారు.
* దీని గింజల నుంచి తీసిన నూనెను కూడా చర్మవ్యాధుల నివారణకు వినియోగిస్తారు.
* వీటి వేర్లను పాముకాటు వేసిన సందర్భాల్లో ఉపశమనంగా గిరిజనులు ఉపయోగిస్తారు.
* ఇది తరచూ వచ్చే జ్వరాలను, కామెర్లను నయం చేస్తుంది.
* ఆకుల కషాయం జీర్ణవ్యవస్థలోని పరాన్న జీవులను సమర్థ వంతంగా నిర్మూలిస్తుంది.

### ఇతర ప్రయోజనాలు

* కొన్ని ప్రాంతాల్లో వీటి గింజలను ఎలుకల మందుగా వాడతారు.



* ఇది చెదల నివారణకే గాక, క్రిమిసంహారిణిగా కూడా చక్కగా పనిచేస్తుంది.
* దీని ఆకులను శాకాహార జంతువులు తినవు కనుక, ఇది చక్కటి ప్రహరీచెట్టుగా



జరిగిపోయిన విషయాల గురించి బాధపడకు. ఆ అనుభవాల నుండి నేర్చుకోవలసినదాన్ని గమనించు.

పలు ప్రాంతాల్లోనివారు వినియోగించటాన్ని మనం చూడవచ్చు.

* దీని అందమైన పువ్వులు, ఆకుల కోసం పలు తోటలు, ఉద్యాన వనాల్లో వీటిని నాటడం గమనించవచ్చు.
* వీటిలో పసుపుపచ్చ రంగు పువ్వులే కాకుండా తెలుపు, గులాబి, లేత నారింజ మొదలగు పువ్వుల రకాలు కూడా వున్నాయి.









* కొన్ని ప్రాంతాల్లోనివారు పూజకు పచ్చ గన్నేరు పువ్వులే కాకుండా గులాబిరంగు గల ముద్దగన్నేరు పువ్వులను కూడా విరివిగా వినియోగించటం చూడవచ్చు.
* ఇవి రెండూ ఒకే కుటుంబానికి చెందినవి. ఈ మొక్క కూడా కొన్ని విషపూరిత లక్షణాలు కలిగి ఆయుర్వేద వైద్యుల చేత పలు వ్యాధులను నయం చేయటానికి గాను వినియోగించబడు తుంది.





* పసుపు పచ్చ గన్నేరు, తెల్లని పువ్వులు పూజకు శ్రేష్ఠమైనవి.
* ఈ పచ్చగన్నేరు పుష్పాలు సరస్వతీదేవి, వినాయకుడు, శివునికి కూడా ఎంతో ప్రీతికరమైనవి. ఈ పువ్వులు ఎక్కువసంఖ్యలో ఉన్నప్పుడు ఒక ఘాటైన సువాసనని కలిగి వుండటాన్ని గమనించవచ్చు.

## వసంత పంచమి

* ఉత్తరాదివారు మాఘమాసంలో వచ్చే శుక్లపంచమినాడు శ్రీ సరస్వతీదేవి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈసారి ఈ పర్వదినం 2014 సంవత్సరంలో ఫిబ్రవరి 4వ తేదీ రావడం జరిగింది.
* ఆ రోజు ఉత్తరాదివారు పసుపురంగు వస్త్రాలను ధరిస్తారు. పసుపురంగు నైవేద్యాలను తయారుచేసి, అమ్మవారిని ప్రత్యేకంగా తెలుపు, పసుపు పుష్పాలతో పూజిస్తారు.
* పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తారు. నూతన పనులు, శుభకార్యాలను ఈ రోజు ప్రారంభిస్తారు.







* పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు వారి పుస్తకాలు, కలాలను సరస్వతీదేవి వద్ద ఉంచి, విశేషమైన పూజలను చేస్తారు. వారికి అపారమైన జ్ఞానం, విద్యాబుద్ధులు, కళలలో ప్రావీణ్యం మొదలైన వాటి ప్రసాదించమని ప్రార్థిస్తారు.

## రంగుకు గల ప్రాముఖ్యత

మన పంచేంద్రియాలను అంతర్ముఖం చేసే శబ్ద స్పర్శ రూప రస గంధాల్లో గత సంచికలో మనం సువాసనలు, పరిమళాల గురించి విపులంగా తెలుసుకున్నాం. ఈ సంచికలో రంగుకు గల ప్రాముఖ్యాన్ని గురించి సందర్భోచితంగా మనకు తెలిసిన విషయాలనే విశ్లేషించి, వాటిని మరొక దృక్పథం నుంచి చూద్దాం.

* మన పరిసరాల్లోని రంగులు మన మనస్సు, ఆలోచనలు, భావాలు, అనుభూతులు మొదలైనవాటినన్నింటినీ ఎంతో ప్రభావితం చేస్తాయని 'క్రొమోటాలజిస్టులు' సూచిస్తున్నారు.
* మనకి నచ్చిన రంగుల్ని బట్టి మన వ్యక్తిత్వాన్ని, మనలోని లోటుపాట్లను విశ్లేషించి చెప్పగలుగుతున్నారు.
* మన ఋషులు ఈ విషయాల్ని కొన్ని వేల సంవత్సరాల క్రితమే గుర్తించి వాటిని మన ఆచారాలు, సాంప్రదాయాల్లో ఇమిడ్చి మనకందించారు.
* మన శాస్త్రాలు, పురాణాలను చూస్తే మన పూర్వీకులు ప్రతి అంశాన్నీ ఎంతో సూక్ష్మబుద్ధితో, సునిశిత పరిశీలనతో, విజ్ఞతతో మనకందించినట్లు ఒక్కొక్క ఆధునిక విజ్ఞానశాస్త్ర ఆవిష్కారం మన సంప్రదాయాల్ని, వాటి ప్రాముఖ్యత, వైశిష్ట్యాలు, నిగూఢ అర్థాల్ని విభిన్నకోణాల నుండి మనకే కాకుండా ప్రపంచ దేశాలన్నింటికీ తిరుగులేని రీతిలో నిరూపించబడింది.

మన సాంప్రదాయంలో రంగుకు ఎంతో ప్రాముఖ్యత ఇవ్వబడిందని, ఏ విషయాన్ని తరచి చూసినా మనకు విశదమవుతుంది.



లక్ష్యం కోసం ప్రయత్నాలు చేయడం ప్రారంభించేదాకా మనలో అంతర్లీనంగా దాగివున్న శక్తిగురించి మనకే తెలియదు.

షట్చక్రాలు, నవగ్రహాలు, దేవతలు, నవరత్నాలు ఇలా ప్రతిదీ రంగులతో అనుసంధానించబడి వుంది.

## పసుపు రంగు విశిష్టత

రంగులపై అధ్యయనం చేసే నిపుణులు, పసుపురంగు మనపై చూపించే ప్రభావం గురించి వెల్లడించిన విషయాలను చూద్దాం.

* పసుపురంగు చురుకుదనం కలిగించి తేజస్సు, మేధస్సు, విజ్ఞానం, వివేకాలను పెంపొందిస్తుంది.
* విశాలదృక్పథం, ఆత్మస్థైర్యం, ఆశావాదాలను వృద్ధిపరుస్తుంది.
* ఆరోగ్యం, ఆనందాలను సూచిస్తుంది.
* మన సంప్రదాయంలో పసుపురంగు మంగళకరం, శుభసూచకం, సౌభాగ్యదాయకమే కాక ఆరోగ్యకరంగా భావించబడుతోంది.
* స్త్రీలు ముఖ్యమైన రోజుల్లో ముఖానికి, కాళ్ళకి రాసుకునే పసుపులో ఈ గుణాలను, ప్రత్యేకించి అగ్నితత్త్వాన్ని ప్రత్యక్షంగా అనుభూతి చెందవచ్చు.


బాసర సరస్వతీదేవి


విజయవాడ దుర్గాదేవి


వర్గల్ సరస్వతీదేవి

## మణిపూర చక్రం

షట్చక్రాల్లోకి పసుపు వర్ణంలో వున్న చక్రం మూడవదైన మణిపూర చక్రం. ఇది పదిరేకుల పద్మం వలె అలరారుతుంటుంది. అగ్నితత్త్వం గలది (జఠరాగ్ని). ఇది నాభి ప్రాంతంలో ఉంటుంది. సూర్యుడు దీనికి అధిపతి. జీర్ణవ్యవస్థ, కాలేయం, ప్లీహం మొదలగు ఉదర సంబంధ అవయవాలపైన దీని ప్రభావం అధికంగా ఉంటుంది. ఈ చక్రం సమస్థితిలో వున్నప్పుడే ఈ అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి.

మణిపూర చక్రం మన మూలశక్తి కేంద్రం. ఇదే మన స్వస్థానం అని శాస్త్రాల్లో సూచించడమైనది. ఈ నాడి సమతుల్యతతో వున్నప్పుడు మనకు ధైర్యం, ఆత్మస్థైర్యాలను కలిగిస్తుంది. 'సరస్వతి' అనే మాటకు అనేక అర్థాలు వున్నాయి.





ఒక పద్ధతిలో చూస్తే...

స్వ - నేను లేదా స్వ స్వరూపం. సర - సారం అని, అనేక పాయలు కలిగి ధారగా ప్రవహించేది (సరస్వతీ నది) అని ఈ సందర్భంగా చెప్పుకోవచ్చు. మన మూలతత్త్వం, స్వస్వరూపం గురించిన జ్ఞానాన్ని అందించే శక్తి స్వరూపిణి అని అర్థం.

ఆధ్యాత్మికంగా చూస్తే మనం సరస్వతీదేవిని భక్తిశ్రద్ధలతో కొలిచినప్పుడు ఆమె అనుగ్రహించి మన ఆత్మోన్నతికి తోడ్పడే నిగూఢ జ్ఞానాన్ని ధారగా అందిస్తుంది అని శాస్త్రాలు చెబుతున్నాయి. పలు సందర్భాల్లో జ్ఞానాన్ని అగ్నితో పోల్చడం చూస్తుంటాం.

## గురు గ్రహం - కనక పుష్యరాగం

నవగ్రహాల్లోకి గురుగ్రహం, రత్నాల్లోకి కనకపుష్యరాగం పసుపు వర్ణాన్ని కలిగివున్నాయి. ఇవి రెండూ కూడా పసుపువర్ణానికి ఇచ్చిన గుణాలు, ఫలితాలను ప్రతిబింబించడం గమనార్హం.


గురుగ్రహం


కనక పుష్యరాగం

## గురుకులాలు

* గురుకులంలోని విద్యార్థులు తెలుపు, పసుపు వస్త్రాలను ధరించడం అనాదినుంచి వస్తున్న సాంప్రదాయం.
* ఈ రంగు వస్త్రాలు, పరిసరాలు విద్యకు అనుకూలించి ఏకాగ్రతను పెంపొందిస్తాయని 'క్రొమాటోథెరపిస్టులు' సూచిస్తున్నారు.
* ఈ రంగుకు నరాలను ఉత్తేజపరచి సోమరితనం, మందత్వం లేకుండా చేసే గుణముంది.

*(ఈ కారణం చేత అత్యుత్సాహవంతులు, నిద్రలేమితో బాధపడేవారు ఈ రంగుని తక్కువగా వాడటం మంచిదని అనుభవజ్ఞుల సూచన. సేదతీరుటకు, నిద్రించుటకు ఈ రంగు అనుకూలించదు.)*





అంతేకాకుండా ఈ రంగు పైత్యం, అజీర్ణం వంటి వ్యాధులను నివారించి, జఠరాగ్నిని సమతుల్యతతో వుంచి జీర్ణవ్యవస్థను మరింత శక్తివంతం చేస్తుంది.



భగవంతుని అనుగ్రహం పొందినవాడు అమూల్యమైన రత్నం కన్నా మిన్న.

ఇక మన దైనందిన పూజలు, విశేషమైన రోజుల్లోనూ వినియోగించే వాటిలో పసుపుకొమ్ములు, చామంతి పువ్వులు, అక్షింతలు మొదలగు నవి కూడా పసుపురంగులో వుంటాయి.

ఇవేకాక అన్ని శుభకార్యాలకు శ్రేష్ఠమైనవి పట్టు పీతాంబరాలు అంటే పసుపురంగు పట్టువస్త్రాలు. ఇంక బంగారు ఆభరణాలు కూడా పసుపువర్ణమే కదా! ఆరోగ్యం ఆనందదాయకం మంగళకరం!!





మనం సరస్వతీదేవికి అర్పించే పచ్చగన్నేరు పుష్పాల వల్ల మనం గుర్తించినా, గుర్తించలేకపోయినా ఇన్నింటితో అనుసంధానం చెంది, పైన తెలిపిన లాభాలన్నింటినీ పొందుతున్నాం. మనం ఇన్ని విషయా





అహమ్మదాబాద్‌లోని హాటకేశ్వరాలయంలోని గర్భగుడిని ఆనుకుని వున్న దివ్యమైన పచ్చగన్నేరు చెట్టు.

లను తెలుసుకున్న మీదట అప్రయత్నంగానే శ్రీ మహాసరస్వతీదేవి పూజని భక్తితో, భావయుక్తంగా చేసినప్పుడు ఫలితాలు మరిన్ని రెట్లు అధికంగా, త్వరితగతిన వచ్చితీరుతాయి.

బహు అరుదుగా వుండే ఈ చదువులతల్లి ఆలయాలను మనం శ్రద్ధగా దర్శించుకుందాం. ఆ తల్లి చైతన్యం, జ్ఞానం, గుణగణాలను ప్రతిబింబించే పవిత్రమైన పచ్చ గన్నేరు మొక్కలను విద్యార్థుల శ్రేయస్సు కొరకు ప్రతి గుడిలో, బడిలో, కళాశాలలో నాటుదాం.

*ఓం వాగ్దేవతాయై నమః కరవీర పుష్పం (పచ్చ గన్నేరు) సమర్పయామి*

గమనిక : ఔషధులను యోగ్యుడైన వైద్యుని పర్యవేక్షణలో మాత్రమే సేవించాలి. అతి ముఖ్యంగా పచ్చ గన్నేరు విషయంలో. 'క్రొమాటోథెరపీ' ఇంకా పరిశోధన దశలోనే వుంది.